# ప్రారంభ భారత్-US మారీటైమ్ సెక్యూరిటి డైలాగ్

మే 18, 2016

ప్రారంభ భారత్-US మారీటైమ్ సెక్యూరిటి డైలాగ్ న్యూ ఢిల్లీ లో 16 మే 2016 న జరిగినది.

భారత డెలిగేషన్ కు విదేశాంగ శాఖ లోని సంయుక్త కార్యదర్శి (D&ISA) శ్రీ అమన్ దీప్ సింగ్ గిల్ మరియు సంయుక్త కార్యదర్శి (AMS) శ్రీ మును మహావర్ తో పాటు రక్షా మంత్రాలయం లో సంయుక్త కార్యదర్శి (PIC) శ్రీ శంభు ఎస్. కుమారన్ సంయుక్తంగా నేతృత్వం వహించగా, US డెలిగేషన్ కు ఆసియా మరియు పసిఫిక్ భద్రత వ్యవహారాల అసిస్టెంట్ సెక్రెటరీ ఫర్ డిఫెన్స్ డేవిడ్ శేయర్, డిప్యూటీ అసిస్టెంట్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ ఫర్ సౌత్ అండ్ సెంట్రల్ ఆసియన్ అఫ్ఫైర్స్ మంప్రీత్ ఆనంద్ మరియు సెవెన్త్ ఫ్లీట్ కమాండర్ వైస్ అడ్మిరల్ జోసెఫ్ పి. ఔకోయిన్ నేతృత్వం వహించారు.

ఈ డైలాగ్ లో, ఆసియా పసిఫిక్ మరియు హిందూ మహాసముద్ర ప్రాంతములో మారీటైమ్ భద్రత అభివృద్ధి మరియు ఈ విషయములో భారత్ మరియు యునైటెడ్ స్టేట్స్ ల మధ్య సహకారాన్ని మరింత బలపరచే అంశాలతో పాటు, పరస్పర ఆసక్తి కలిగిసే అంశాలను చర్చించారు.

ఏప్రిల్ 2016 లో US సెక్రెటరీ ఆఫ్ డిఫెన్స్ భారత్ పర్యటించినప్పుడు రక్షా మంత్రి మరియు US సెక్రెటరీ ఈ చర్చ ప్రక్రియ ను మొదలు పెట్టటం గుర్తు వుండే వుంటుంది.

ఈ చర్చ యొక్క తదుపరి రౌండ్ వాషింగ్టన్ లో పరస్పరం అనువైన తేదీలలో జరుగుతుంది.

న్యూ ఢిల్లీ
18 మే 2016